## చదవాలి చదవాలి రన్నో

పల్లవి : చదవాలి చదవాలి రన్నో అన్నా
చదువుకుంటే గెలుపు మనదే రన్నా ..చదవాలి..

చరణం : విద్య లేనివాడు వింత పశువంటారు
విద్వాన్ సర్వత్ర పూజ్యతే అంటారు ..విద్య..
చక్కగా చదవాలి రన్నో అన్నా
చదువుతూనే మనం ఎదగాలి రన్నా ..చదవాలి..

చరణం : విద్య తోనే వచ్చు వినయం అంటారు
వినయమున్న వాడు విజేత అవుతాడు ..విద్య..
శ్రద్ధగా చదవాలి రన్నో అన్నా
శ్రద్ధ లేని చదువు సున్నా రన్నా ..చదవాలి..

చరణం : ఈడ పిల్ల గాదు ఆడ పిల్లంటారు
చదువెందుకు చట్టు బండలని అంటారు ..విద్య..
ఇల్లాలి చదువే రన్నో అన్నా
ఇల్లంతా వెలుగే రన్నో అన్నా ..చదవాలి..

చరణం : చదువు కుంటే మనకు విజ్ఞాన మొస్తుంది
కష్టపడి చదివితే ఉద్యోగ మొస్తుంది ..విద్య..
చదువంటే గెలుపే రన్నో అన్నా
చదువుతోనే సా ధిస్తా రన్నా ..చదవాలి..

**రచన**
**వి.నాగమూర్తి**

## చదువంటే ఆలోచన సోదరా!

పల్లవి : చదువంటే ఆలోచన సోదరా
చదువుతుంటే ఆనందం తెలుసుకోరా సోదరా ..చదువంటే..

చరణం : పోటీ ప్రపంచంలో - ముందున్నది ఈ చదువు
ముందున్నది ఈ చదువు
గెలుపు అనే బాటలోన - తొలిమెట్టు ఈ చదువు
తొలి మెట్టు ఈ చదువు

పల్లవి : చదువంటే సంస్కారం సోదరా
చదువుతుంటే సందేశం తెలుసుకోరా సోదరా ..చదువంటే..

చరణం : ప్రజాస్వామ్య జగతిలో - ప్రగతి దారి ఈ చదువు
ప్రగతి దారి ఈ చదువు
అభివృద్ధి భారతంలో - అత్యవసరమీ చదువు
అత్యవసరమీ చదువు

పల్లవి : చదువంటే విజ్ఞానం సోదరా
చదువుతుంటే అనుభవాల సారమేరా సోదరా ..చదువంటే..

చరణం : చదువు లేకపోతే జగతి - ప్రగతి ఆగుతుంది
ప్రగతి ఆగుతుంది
చదువుకుంటే మనమంతా - భవిత బంగరౌతుంది
భవిత బంగరౌతుంది

పల్లవి : చదువంటే గెలుపేరా సోదరా
చదువుతుంటే జయమేరా తెలుసుకోరా సోదరా ..చదువంటే..

**రచన**
**వి.నాగమూర్తి**

## చదవాలి చదవాలి - ఎదగాలి

పల్లవి : చదవాలి చదవాలి - చక్కగా చదువుకుని ఎదగాలి ..చదవాలి..

చరణం : సంస్కారమిస్తుంది చక్కనైన ఈ చదువు
జాఞానాన్ని ఇస్తుంది విలువైన ఈ చదువు ..సంస్కార..
చదువుతో జయిస్తా - నే చదువుతో గెలుస్తా
చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

చరణం : ఉపాధి కల్పిస్తుంది ఉన్నతమైన చదువు
అభివృద్ధిన నడుపుతుంది అనుభవమైన చదువు ..ఉపాధి..
చదువుతో జయిస్తా - నే చదువుతో గెలుస్తా
చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

చరణం : మనోబలం ఇస్తుంది మార్గదర్శపు చదువు
మంచి మనిషిగ నిలుపుతుంది మేలైన చదువు ..మనో బలం..
చదువుతో జయిస్తా - నే చదువుతో గెలుస్తా
చదువుతో సాధిస్తా సకల కార్యాలు ..2.. ..చదవాలి..

**రచన**
**వి.నాగమూర్తి**